ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 13.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమాసియా ప్రాంతంలో సవాలుతో కూడిన పరిస్థితులు ఉన్నప్పటికీ దేశం సుస్థిరంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుండి రెండు రోజుల పాటు అసోంలో పర్యటిస్తారు. 47 వేల 800 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.

3. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి 22వ విడత నిధులను ఈరోజు ప్రధానమంత్రి విడుదల చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ తెలిపారు.

4. దేశ ముడి చమురు నిల్వలు సురక్షితంగా ఉన్నాయని కేంద్ర పెట్రోలియం సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పారు.

**PM-NXT SUMMIT**

పశ్చిమ ఆసియాలో అంతరాయాలు ఉన్నప్పటికీ భారత్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన విశ్వసనీయ దేశంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన NXT కాన్క్లేవ్‌లో ప్రసంగిస్తూ, పశ్చిమాసియా ప్రాంతంలో సవాలుతో కూడిన పరిస్థితులు ఉన్నప్పటికీ దేశం సుస్థిరంగా ఉందని మోదీ అన్నారు. ఈ ప్రాంతంలో సంఘర్షణ కారణంగా ఏర్పడిన సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలను పరిష్కరించడానికి ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా

పర్యవేక్షిస్తోందని ప్రధానమంత్రి అన్నారు. ఈ సంఘర్షణ పరిస్థితుల భారం పౌరులపై పడకుండా చూసుకోవడానికి ప్రభుత్వం సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తోందని మోదీ హామీ ఇచ్చారు. అంతర్జాతీయంగా ఉన్న సంఘర్షణలు రైతులు, ప్రజలపై తక్కువ ప్రభావాన్ని చూపేలా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇటీవల ఫిన్లాండ్ అధ్యక్షుడు, కెనడా ప్రధానమంత్రి మనదేశంలో చేసిన పర్యటనల గురించి ప్రస్తావిస్తూ, అంతర్జాతీయ నాయకులు భారత్ తో సహకారాన్ని బలోపేతం చేయడానికి దేశం వేగవంతమైన వృద్ధిని గుర్తించడానికి ఆసక్తిగా ఉన్నారని ప్రధానమంత్రి అన్నారు.

బైట్- ప్రధాన మంత్రి మోదీ

2014లో దేశంలో దాదాపు 14 కోట్ల LPG కనెక్షన్లు ఉండగా, అవి ఇప్పుడు 33 కోట్లకు పెరిగాయని మోదీ గుర్తు చేశారు. దేశంలో ఎల్ఎన్జి టెర్మినళ్ల సంఖ్య కూడా రెట్టింపు అయిందని ఆయన గుర్తు చేశారు.

NSD

**LS-OIL-LPG**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణ కారణంగా ప్రపంచ ఇంధన సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై కేంద్ర పెట్రోలియం సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి నిన్న లోక్‌సభలో ఒక ప్రకటన చేశారు. దేశ ముడి చమురు నిల్వలు సురక్షితంగా ఉన్నాయని, దేశీయంగా LPG సరఫరా పూర్తిగా సురక్షితంగా ఉన్నాయని చెప్పారు. 33 కోట్ల కుటుంబాలకు, ముఖ్యంగా పేదలు, వెనుకబడిన వర్గాలకు నిరంతరాయంగా LPG సరఫరాను అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతని పూరి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ద్వారా చమురు శుద్ధి కర్మాగారాలు LPG ఉత్పత్తిని 28 శాతం పెంచాయని, ప్రస్తుతం తదుపరి సేకరణ జరుగుతోందని మంత్రి పేర్కొన్నారు.

**బైట్ ... హర్దీప్ సింగ్ పూరీ**

అంతకుముందు, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ఎల్‌పిజి గురించి చాలా భయాందోళనలు ఉన్నాయని, రెస్టారెంట్లు పనిచేయడానికి ఇబ్బంది పడుతున్నాయని, వీధి వ్యాపారులు కూడా దీని బారిన పడుతున్నారని అన్నారు.

NSD

**PARLIAMENT TODAY**

లోక్ సభ లో ఈరోజు 2025-26 సంవత్సరానికి గాను రెండో విడత గ్రాంట్ల అనుబంధ డిమాండ్లపై ఓటింగ్, చర్చలు చేపడతారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సభలో చర్చపై సమాధానమిస్తారు. రాజ్యసభలో గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ పనితీరుపై చర్చ మరింత కొనసాగనుంది.

NSD

**REV. WEST ASIA BRIEF**

పశ్చిమ ఆసియాలో ఇటీవలి పరిణామాలపై న్యూఢిల్లీలో నిన్న జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ... భారత్ దాదాపు 60 శాతం LPGని దిగుమతి చేసుకుంటోందని ఇందులో ఎక్కువ భాగం హోర్ముజ్ జలసంధి నుండి వస్తుంది అని పేర్కొన్నారు. భారత్ ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద చమురు శుద్ధి సామర్థ్యం కలిగిన దేశమని, పెట్రోల్, డీజిల్ వంటి ఉత్పత్తుల లభ్యత పరంగా దేశానికి ఊరట అని అన్నారు.

బైట్- సుజాత శర్మ

బ్రేక్

**REV. WEST ASIA BRIEF -2**

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, ఇరాన్ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి తో జరిపిన సంభాషణలో షిప్పింగ్ భద్రత, దేశ ఇంధన భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించారని, గత కొన్ని రోజుల్లో ఇద్దరు మంత్రులు మూడు సార్లు సంభాషణలు జరిపినట్టు తెలిపారు. ఇరాన్‌లో 9,000

మంది భారతీయులు ఉన్నారని, టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఇరాన్‌ను విడిచి వెళ్లాలనుకునే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో సహాయం చేస్తోందని జైస్వాల్ అన్నారు. కాగా, విదేశీ జెండాలున్న నౌకల్లో ప్రయాణిస్తున్న భారత్ కు చెందిన సిబ్బంది విషయంలో సముద్ర ప్రమాదాలు జరిగాయని ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ కుమార్ సిన్హా అన్నారు. ఈ నౌకల్లో 78 మంది భారతీయ నావికులు ఉన్నారని, వారిలో 70 మంది ఎటువంటి అపాయానికి గురి కాలేదని రాజేష్ తెలియజేశారు.

NSD

**PM - ASSAM VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుండి రెండు రోజుల పర్యటన నిమిత్తం అసోంలో పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా, మోదీ రాష్ట్రంలో 47 వేల 800 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి మధ్యాహ్నం కొక్రాఝర్‌కు చేరుకుని, భూమి పూజ చేసి, 4,570 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి 'అసోం మాల 3.0' అనే రహదారి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు, అలాగే BTC ప్రాంతం కోసం నాలుగు ఫ్లైఓవర్లు రెండు వంతెనలతో సహా మొత్తం ఆరు రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు.

NSD

**SHIVRAJ - PM KISAN SAMMAN NIDHI**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు అస్సాంలోని గౌహతి నుండి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం కిసాన్) 22వ విడత నిధులను విడుదల చేస్తారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రకటించారు. దాదాపు 9 కోట్ల 32 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా 18 వేల 640 కోట్ల రూపాయలను విడుదల చేస్తారని శివరాజ్ సింగ్ పేర్కొన్నారు.

NSD

**REV. SC-CREAMY LAYER**

OBC రిజర్వేషన్లకు అర్హతను తల్లిదండ్రుల ఆదాయం ఆధారంగా మాత్రమే నిర్ణయించలేమని, ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలు ఉద్యోగులను, ప్రభుత్వ ఉద్యోగుల నుండి భిన్నంగా చూడటం వివక్షత అని సుప్రీంకోర్టు నిన్న తీర్పు ఇచ్చింది. సివిల్ సర్వీసెస్ పరీక్షలలో OBC (నాన్-క్రీమీ లేయర్) క్లెయిమ్‌లపై ఢిల్లీ, మద్రాస్, కేరళ ఉన్నత న్యాయస్థానాలు వెలువరించిన నిర్ణయాలను సమర్థిస్తూ న్యాయమూర్తులు PS నరసింహ, R మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది.

NSD

**ISRO-CRYOGENIC TEST**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) తన CE20 క్రయోజెనిక్ ఇంజిన్ కీలకమైన గ్రౌండ్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించింది, ఇది మన దేశ హెవీ-లిఫ్ట్ రాకెట్, LVM3 లాంచ్ వెహికల్ పనితీరును మెరుగుపరిచే హెవీ థ్రస్ట్ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది.

NSD

**IPE**

తెలంగాణాలో ఈరోజు జరిగే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం Chemistry Paper II, Commerce Paper II కి Set :- C ప్రశ్నాపత్రం ఎంపిక చేశారు. విద్యార్థులు గమనించగలరు.

MS

**KUWAIT INDIA FLIGHTS**

లులు గ్రూప్‌లోని ఒక విభాగమైన ఫెయిర్ ఎక్స్ పోర్ట్స్ ఇండియా ఏర్పాటు చేసిన రెండు ప్రత్యేక కువైట్ ఎయిర్‌వేస్ కార్గో విమానాలు నిన్న మన దేశం నుండి కువైట్‌కు తాజా ఆహారాన్ని తీసుకెళ్లాయి.

NSD

**IRAN SUPREME LEADER**

ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మోజ్తాబా ఖమేనీ తన మొదటి సందేశంలో, ఆ ప్రాంతంలోని అన్ని అమెరికా స్థావరాలను వెంటనే మూసివేయాలని అన్నారు. ఇరాన్ ప్రభుత్వ మీడియా నిన్న ఒక టెలివిజన్ ప్రసంగంలో, ఇరాన్ శత్రువులపై ఒత్తిడి తీసుకురావడానికి హార్ముజ్ జలసంధిని మూసివేయడం కొనసాగుతుందని మోజ్తాబా ఖమేనీ చెప్పినట్లు పేర్కొంది. ప్రజలలో ఐక్యత

కోసం కూడా ఆయన పిలుపునిచ్చారు. ఇరాన్ శత్రువుల నుండి పరిహారం కోరుతుందని మోజ్తాబా ఖమేనీ అన్నట్లు పేర్కొంది.

NSD

## WEST ASIA CONFLICT

గడిచిన కొన్ని గంటల్లో పశ్చిమాసియా అంతటా సైనిక కార్యకలాపాలు ముమ్మరమయ్యాయి. తాజాగా పలు ప్రాంతాల్లో కొత్త వైమానిక దాడులు, గగనతలంలో అడ్డగింపులు జరిగాయి. టెహ్రాన్‌లోని బాసిజ్ పారామిలటరీ దళం నిర్వహిస్తున్న చెక్‌పోస్టులే లక్ష్యంగా తమ విమానాలు దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది.

NSD

### PM-NXT SUMMIT

Prime Minister Narendra Modi has said that India remains a well-recognized and trusted nation globally even amid disruptions in West Asia. Addressing the NXT Conclave in New Delhi, Mr Modi said the country remains steady and resilient despite the challenging situation in the region. He said the government is closely monitoring the situation to tackle disruptions in supply chains caused by the conflict in West Asia. He reaffirmed the government's commitment to addressing challenges related to the energy sector and said efforts are being made to encourage oil production, expand energy access and strengthen self-reliance in the sector.

**Byte- PM Modi**

The Prime Minister assured that the government is making every possible effort to ensure that the burden of conflict situations does not fall on citizens. He said all steps will be taken to ensure that global conflicts have minimal impact on farmers and the public. Mr Modi added that with the government's continuous efforts, the situation will be effectively tackled and every decision will be taken for the betterment of the people. He said nation has made significant progress in capacity building in the petroleum and diesel sector.

**Byte - PM Modi**

Referring to the recent visits of the President of Finland, and Prime Minister of Canada, he said global leaders are keen to strengthen cooperation with India and acknowledge the country's rapid growth. The Prime Minister said India is shaping global frameworks and contributing actively to building a new international order.He said that the country is moving towards next-generation digital infrastructure. Highlighting the implementation of Unified Payments Interface, Mr Modi said that India has emerged as the fastest-moving country in real-time digital payments. Referring to the vision of viksit bharat, Mr Modi said the country is undertaking next-generation reforms to accelerate growth. He added that despite many global crises, world leaders and experts look at India with great hope. The Prime Minister said that if one wants to be part of the future, one has to be in India, adding that the country is not just progressing but moving to the next stage of development.

**Byte- PM Modi**

Mr Modi noted that in 2014 there were around 14 crore LPG connections in the country, which has now increased to 33 crore. Emphasising the importance of public trust and awareness, he said every citizen has a role to play in helping the country navigate challenging times. He added that over the last decade, bottling capacity has also been doubled while distribution centres have increased from about 13 thousand to 25 thousand. The Prime Minister also stressed that India should not remain solely dependent on foreign sources for energy and highlighted the need to achieve self-reliance in the energy sector. He noted that the number of LNG terminals in the country has also doubled 2014. The Prime Minister noted that before 2014 country had almost no strategic petroleum reserves, but today the country has established more than five million tonnes of Strategic Petroleum Reserve capacity, with work underway to further expand it.

**PM - ASSAM VISIT**

Prime Minister Narendra Modi will be on a two-day visit to Assam beginning today. During his visit, Mr Modi will launch multiple development projects worth over 47 thousand 800 crore rupees in the state. More from our correspondent:

**V/C**

***The Prime Minister will reach Kokrajhar in the afternoon and will perform Bhoomi Poojan, lay foundation stones and flag off projects worth Rs. 4,570 crore. The Prime Minister will lay foundation stone of a road infrastructure project Assam Mala 3.0 and 6 number of road projects including four flyovers and two bridges for the BTC area. On the same ocassion, the PM will lay the foundation stone of a railway Periodic Overhauling Workshop in Kokrajhar and will also flag off three new trains Kamakhya-Charlapalli Amrit Bharat Express; Guwahati-New Jalpaiguri Express, and Narangi-Agartala Express. The PM will also address a huge public meeting at Kokrajhar before travelling to Guwahati. At Guwahati, the PM will perform Bhoomi Poojan, inaugurate and dedicate to the nation several development projects around Rs. 19,680 crore. Prime Minister will also release the 22nd installment of the PM-KISAN scheme to over 9.3 crore farmers across the country. Tomorrow, the Prime Minister will lay foundation stones and dedicate to the nation various projects worth Rs. 23,550 crore at Silchar.***

**SHIVRAJ - PM KISAN SAMMAN NIDHI**

Prime Minister Narendra Modi will release the 22nd installment of Pradhan Mantri Kisan Samman Nidhi from Guwahati in Assam tomorrow. Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan announced this while addressing the media in New Delhi this morning. He noted that Prime Minister Modi will release 18 thousand 640 crore rupees through Direct Benefit Transfer to the bank accounts of around 9 crore 32 lakh farmers. He added that more than 4 lakh 9 thousand crore rupees have already been transferred to farmers under the scheme so far. Mr Chouhan said that with the release of the next installment, the total amount will exceed 4 lakh 27 thousand crore rupees.

(S/B- CHOUHAN- IN GNR MAIL)

Mr Chouhan said that the total foodgrain production of the country has risen from 252 million tonnes in 2014 to about 357 million tonnes in 2025. He noted that horticulture has recorded remarkable growth, with production increasing from 277 million tonnes to around 369 million tonnes during the same period. He added the production and productivity of fruits and vegetables have also been rising steadily. The Minister highlighted that the government has also launched the first phase of an AI-based digital platform, Bharat Vistar, which will

provide farmers with comprehensive information related to agricultural queries, including through phone calls in their own languages.

**LS-OIL-LPG**

Union Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri has stressed that India's crude oil position is secured. He said, domestic supply of LPG is fully protected and the standard time for booking to delivery for domestic LPG cylinders remains unchanged at 2.5 days. He said, the government's priority is to provide uninterrupted LPG supply to 33 crore families, especially poor and the underprivileged. The Minister today made a statement in the Lok Sabha about the steps taken by the government in response to the disruption to the global energy supply arising from the ongoing conflict in West Asia. Mr. Puri said, despite having no role in causing the West Asia conflict, India has to navigate through its consequences. He said, Strait of Hormuz has been effectively closed to commercial shipping for the first time in recorded history. He said, there is no shortage of petrol, diesel, kerosene, Aviation Turbine Fuel in the country. He said retail outlets across the country are stocked and supply chains for these products are functioning normally. He also said that the refineries are operating at high capacity utilisation and in several cases they are exceeding 100 per cent. The Minister said, India was previously importing approximately 60 percent of its LPG requirements from Gulf countries such as Qatar, the United Arab Emirates, Saudi Arabia and Kuwait, while 40 percent is produced domestically. He said, procurement has now been actively diversified, with cargoes being secured from the United States, Norway, Canada, Algeria and Russia. The Minister said, LPG production has been increased by 28 per cent through refinery directives, and further procurement is currently underway. He said, natural gas supply has been managed through prioritised allocation, and the position is stable. He said, large LNG cargoes are arriving on an almost daily basis through alternative supply routes, and India has sufficient gas production and supply arrangements to sustain this position even in the event of a prolonged conflict. He said, commercial LPG has been regulated to prevent black marketing, and not to penalise the hospitality sector. He said, LPG production has been stepped up by 28 per cent.

**SHUKLA MP-I 13.03.2026**

**PARLIAMENT TODAY**

Lok Sabha will take up further discussion and voting on the Supplementary Demands for Grants - Second Batch for 2025-2026. Finance Minister Nirmala Sitharaman will reply to the discussion in the House. In Rajya Sabha, further discussion will be taken up on the working of the Ministry of Rural Development. Yesterday, in Lok Sabha, Union Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri made a statement about the steps taken by the government in response to the disruption to the global energy supply arising from the ongoing conflict in West Asia. He stressed that India's crude oil position is secured. He said, domestic supply of LPG is fully protected and the standard time for booking to delivery for domestic LPG cylinders remains unchanged at 2.5 days. He said, the government's priority is to provide uninterrupted LPG supply to 33 crore families, especially poor and the underprivileged. Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi said, there is a lot of panic regarding LPG and restaurants are struggling to operate, and street vendors are also being affected. He said, foundation of every nation is its energy security.

**CB/Suparna/0413**

**REV. WEST ASIA BRIEF**

Joint Secretary for the Ministry of Petroleum and Natural Gas Sujata Sharma has said that India is the fourth largest refiner in the world, which gives the country comfort in terms of availability of products like petrol and diesel. Addressing the Inter-Ministerial briefing on recent developments in West Asia in New Delhi today, she said that as of now, India's LPG production has increased by 28 per cent following several government measures aimed at boosting domestic supply for household consumers. She said that the country imports almost 60 percent of LPG, and most of it comes from the Strait of Hormuz. She said that the government is making every effort to ensure that the supply to domestic consumers is ensured. She underlined that almost one lakh retail outlets are currently operating in the country, and the majority of these are with public sector oil marketing companies. Ms Sharma said that almost 50 lakh cylinders are delivered on a daily basis, and no dry out has been reported on any of these retail outlets.

(Byte- Sujata Sharma)

Talking about the steps, the government is taking to ensure LPG supply to households, Ms Sharma said, the government is taking action on all fronts and as far as the supply is concerned, government is putting in efforts and is trying to increase the domestic production of LPG. She said, alternate fuel options are also being activated to ease pressure on LPG and gas channels. She said, on quarterly basis, Government does an allocation of kerosene to the states and every quarter, it is making an allocation of almost 1 lakh kiloliter. She said, as of today, the order has been released and another 48 thousand kiloliter of kerosene will be released to the state governments.

Byte- Sujata Sharma

External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said, Missions in the Gulf Cooperation Council are in constant touch with Indian nationals and are helping with commercial flight options. He said, India has 9,000 nationals in Iran, and the Indian Embassy in Tehran is helping those who wish to leave Iran with alternative options.

Byte- Randhir Jaiswal

Special Secretary in the Ministry of Ports, Shipping and Waterways, Rajesh Kumar Sinha, said that there have been maritime incidents involving Indian crew on foreign-flagged vessels. He informed that there were 78 Indian seafarers on board these vessels, of whom 70 are unhurt and have escaped. He said that, unfortunately, three casualties have been reported, and one seafarer is missing. Mr Sinha further said, the government is closely monitoring the prevailing maritime situation in the Persian Gulf region and has strengthened monitoring and preparedness measures in view of the situation there. The government is fully committed to ensuring

**IRAN SUPREME LEADER**

Iran’s new Supreme Leader Mojtaba Khamenei, in his first message, said that all US bases should be immediately closed in the region. Iranian state media reported that in a televised address today, Mojtaba Khamenei further said that the Strait of Hormuz will continue to be closed to pressure Iran’s enemies. He also called for unity among people. He added that Tehran will seek compensation from enemies.

**KUWAIT INDIA FLIGHTS**

Two special Kuwait Airways cargo flights have carried fresh food from India to Kuwait on Thursday, arranged by Fair Exports India, a division of Lulu Group. The first flight, KU5006, an Airbus A330-900, departed Cochin International Airport at ten-forty in the morning and landed in Kuwait at one-thirty in the afternoon local time, carrying thirty-two tons of fresh fruits and vegetables destined for Lulu Hypermarkets. The aircraft had flown into Kochi empty from Kuwait the previous evening.

**ISRO-CRYOGENIC TEST**

The Indian Space Research Organisation (ISRO) has successfully conducted a key ground test of its CE20 cryogenic engine, demonstrating higher thrust capability that could improve the performance of India's heavy-lift rocket, the LVM3 launch vehicle. The sea-level hot test was carried out on March 10 at the ISRO Propulsion Complex Mahendragiri in Tamil Nadu, where the engine operated for 165 seconds and generated about 22 tonnes of thrust. The CE20 engine powers the upper stage of LVM3 and is critical for missions requiring heavy payloads. It has also been human-rated for India's upcoming Gaganyaan mission. ISRO said the higher-thrust testing is aimed at enhancing the rocket's payload capacity for future satellite and space exploration missions.

**REV. SC-CREAMY LAYER**

The Supreme Court today ruled that eligibility for OBC reservation cannot be determined solely by parental income and treating private and PSU employees differently from government employees amounts to discrimination. A bench of Justices P. S. Narasimha and R. Mahadevan upheld the Delhi, Madras, and Kerala High Courts' decisions on OBC (Non-Creamy Layer) claims in the Civil Services Examination. The court said caste alone cannot determine backwardness and affirmed that excluding the creamy layer is a constitutional imperative to ensure reservation benefits reach the truly socially and educationally backward. The bench noted that salary income of PSU and private sector employees cannot be the only factor; the parent's position and category of post are also essential in determining creamy layer status.

## WEST ASIA CONFLICT

Military activity across West Asia has intensified over the past few hours with fresh strikes and aerial interceptions reported in several parts of the region. Israeli military says its aircraft carried out strikes in Tehran, targeting checkpoints run by the Basij paramilitary force. According to Israeli defence forces, the attacks focused on roadblocks used by Iranian security forces to control movement inside the capital. Iranian authorities have not yet provided detailed confirmation of the reported damage. Tensions also remain high around the Strait of Hormuz, a key global shipping route. Iran's foreign ministry spokesperson Esmaeil Baghaei said the strait remains a "tool of pressure," adding that some vessels may still be allowed to pass if they coordinate directly with the Iranian navy. More from our correspondent:

**CB/VINOD KUMAR/DUBAI/MAIL/0431**

### INDIA SRI LANKA - BRIDGE

The Indian Army has launched a Major Bridge Project in Sri Lanka under Operation Sagar Bandhu. The Ministry of Defence said the bridge links Colombo, the capital city, with the key economic centre of Puttalam along the vital coastal corridor passing through the Chilaw district. It added that the project represents India's ongoing engineering assistance provided to support Sri Lanka's infrastructure recovery and connectivity. Highlighting India's extended support in the region, the Ministry noted that by restoring essential connectivity, the Indian Army is helping ensure uninterrupted movement of people, goods and essential services while reinforcing local livelihoods. The effort underscores the country's role as a dependable first responder in the region and reflects the spirit of partnership underpinning its Neighbourhood First approach. The Ministry further said that the Indian Army continues to extend critical Humanitarian Assistance and Disaster Relief support to Sri Lanka in line with its Neighbourhood First Policy under Operation Sagar Bandhu. The initiative reflects the country's enduring commitment to regional stability and humanitarian cooperation with its maritime neighbours. Operation Sagar Bandhu demonstrates the Indian Army's ability to rapidly deploy specialised engineering capabilities in support of friendly nations. The operation reflects the country's strengthened regional resilience, vision of cooperative security and humanitarian partnership in the Indian Ocean region.